'పాలేరు'లో యువతే కీలకం

- జిల్లాలోనే అత్యధిక యువ ఓటర్లున్న నియోజకవర్గం
- 24.50 శాతం చొప్పున 56,992 మంది ఓటర్లు

కూసుమంచి, అక్టోబర్ 16: పాలేరు నియోజకవర్గంలో యువత ఓట్లే కీలం కానున్నాయి. జిల్లాలోనే అత్యధిక మంది యువతీ యువకులు ఓటర్లుగా ఉన్న నియోజకవర్గంగా పాలేరు నిలిచింది. తాజా ఓటర్ల జాబితా ప్రకారం.. పాలేరు నియోజకవర్గంలోని ఓటర్లలో యువ ఓటర్లే 24.50 శాతం మంది ఉన్నారు. ఈ నెల చివరి వరకూ ఓటు నమోదు కోసం గడువు ఉండడంతో వీరు ఇంకో శాతం మంది పెరిగే అవకాశం ఉంది. అయితే గత సార్వత్రిక ఎన్నికల్లో పాలేరులో 1.97 వేల ఓట్లు ఉండగా ఈసారి 2,32,606 మంది ఓటర్లు ఉన్నారు. సుమారు 35 వేల మంది కొత్తగా ఈ ఐదేళ్లలో సంవత్సరాల్లో ఓటు హక్కును పొందారు. ఈ సారి అధికంగా యువ ఓటర్లు ఉండడంతో వారి పాత్ర కీలకంగా మారనుంది. 19 - 29 మధ్య వయసు గల యువతీ యువకులు పోలింగ్‌లో అధికంగా పాల్గొనే అవకాశం ఉంది. జిల్లాలోనే అత్యధిక యువ ఓటర్లు గల నియోజకవర్గంగా పాలేరు ఉంది. నియోజవర్గంలోని నాలుగు మండలాల్లోని ఓటర్ల జాబితాలోనూ యువ ఓటర్లు కీలకంగా మారనున్నారు. మొత్తం ఓటర్లలో 56,992 మంది యువ ఓటర్లు ఉన్నారు. అంటే మొత్తం నియోజకవర్గంలోని ఓటర్లలో 24.50 శాతం మంది వీరే.

'పాలేరు'లోనే అత్యధికం..

ఉమ్మడి జిల్లాలోని 10 నియోజవకవర్గాల్లో పాలేరులోనే యువ ఓటర్లు అధికంగా ఉన్నారు. ఖమ్మం లాంటి అత్యధిక మంది ఓటర్లున్న నియోజవర్గంలోనూ యువ ఓటర్లు శాతం పాలేరు కంటే తక్కువగానే ఉంది. పాలేరులోని నాలుగు మండలాలైన కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, నేలకొండపల్లిల్లో గతంలో 263 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఈ సారి అవి 289కి పెరిగాయి. యువ ఓటర్ల సంఖ్య పెరగడంతో అధికారులు కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ప్రతీ గ్రామంలో సీ విజిల్‌పై ఫ్లెక్సీలు..

కాగా, అధికారులు అన్ని గ్రామ పంచాతీయల్లోనూ సీ విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాలు, గ్రామ కూడళ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

డాక్టర్స్ అకాడమీలో బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్లు, యాజమాన్య బాధ్యులు

డాక్టర్స్ అకాడమీలో బతుకమ్మ పండుగ

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 16: నగరంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గౌరమ్మను పూజించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను తయారుచేసి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, మోతారపు శ్రావణి హాజరయ్యారు. డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఈ 4 సంవత్సరాల్లోనే 244 గవర్నమెంట్ మెడికల్ సీట్లు సాధించడం గర్వకారణమని అన్నారు. అకాడమీ డైరెక్టర్లు రాయల ఈశ్వరి, ఈగా లక్ష్మి, సతీశ్, భరణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బొమ్మ కళాశాలలో..

నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో కూడా అధ్యాపకులు, విద్యార్థినులు కలిసి బతుకమ్మ ఆడిపాడారు. కళాశాలల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ సత్యప్రసాద్, సెక్రటరీ ఊదారు శ్రీధర్, డైరెక్టర్ మాధవి, అనూష, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఖమ్మంలో డైకిన్ ఎయిర్ కండీషన్ షోరూం ప్రారంభం

డైకిన్ ఏసీ షోరూంను ప్రారంభిస్తున్న కంపెనీ ప్రతినిధి ఎస్‌కే రావు

రఘునాథపాలెం, అక్టోబర్ 16: ఖమ్మం నగరం ఇల్లెందు క్రాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన డైకిన్ ఏసీ షోరూమును సంస్థ సౌత్ రీజినల్ డైరెక్టర్ ఎస్‌కేరావు సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. డైకిన్ ఏసీలు అత్యంత ప్రసిద్ధి చెందినవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజ్‌మెంట్ సముద్రాల ఎల్లేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ గణేశ్‌రావు, ధనాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'బాల్య వివాహాల నిర్మూలన సామాజిక అవసరం'

బాలికల కళాశాల నుంచి ర్యాలీని ప్రారంభిస్తున్న అధికారులు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 16: యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుంచి గాంధీచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ సత్యనారాయణ, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ గుంటుపల్లి భారతిరాణి పాల్గొని ప్రసంగించారు. బాల్య వివాహాల నిర్మూలన ఒక సామాజిక అవసరమని అన్నారు. జిల్లాలో 50 గ్రామ పంచాయతీల ప్రజలు తమ గ్రామాలను బాల్య వివాహాల రహితంగా చేస్తామని ప్రతిజ్ఞ చేశారని అన్నారు. ఏఐడీ సంస్థ డైరక్టర్ హరిప్రసాద్, సుబ్బారావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్, నాగేందర్,రాజకుమారి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

చిరుద్యోగులపై చర్యలు తగదు: తక్కెళ్లపల్లి

మాట్లాడుతున్న టీఈఈయూ 1104 డిస్కం ప్రాంతీయ కార్యదర్శి శేషగిరిరావు

మామిళ్లగూడెం, అక్టోబర్ 16: ఖమ్మం రూరల్ డివిజన్‌లో గతంలో పనిచేసిన కొందరు అధికారులు చేసిన తప్పిదాలకు ప్రస్తుతం పని చేస్తున్న చిరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం తగదని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్-1104 డిస్కం ప్రాంతీయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శేషగిరిరావు అన్నారు. నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో యూనియన్ కార్యవర్గ డివిజన్ అధ్యక్షుడు టీ.శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల సూచనలు, ఆదేశాలు లేకుండా కార్మికులు ఎలాంటి నిర్ణయం తీసుకుని పనులు చేయలేరని అన్నారు. ఇలాంటి సమయంలో జరిగిన పొరపాట్లను బూచిగా చూపించి కార్మికులపై చర్యలు తీసుకోవడం సరికాదని అన్నారు. యూనియన్ నేతలు సురేశ్, ఎస్‌డీ జాకీర్‌పాషా, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, వెంకటచారి పాల్గొన్నారు.

పేకాటస్థావరంపై దాడి.. నలుగురిపై కేసు నమోదు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 16: మండలంలోని కొక్కెరేణిలో ఉన్న పేకాట స్థావరంపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.1,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన కర్నాటి శ్రీనివాస్, గుంతేటి ఉపేందర్, దోనేపల్లి వెంకటేశ్వర్లు, దార మధులపై కేసు నమోదు చేశారు.

ఖమ్మం అర్బన్‌లో కేంద్ర శాస్త్రవేత్తల పర్యటన

రఘునాథపాలెం, అక్టోబర్ 16: ఖమ్మం అర్బన్ పరిధిలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన శాస్త్రవేత్తల బృందం సభ్యులు సోమవారం పర్యటించారు. ఖమ్మం అర్బన్ బాలప్పేటలోని మామిడితోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మామిడిలో సాఫ్ట్ స్కేల్స్ అనే పొలుసు పురుగుపై పరిశీలన చేసి ఆనవాళ్లు లేనట్లు గుర్తించారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో 'పాలెం' వాసి సత్తా

కాంస్య మెడల్ అందుకుంటున్న మాజిద్ పాషా

రఘునాథపాలెం, అక్టోబర్ 16: జాతీయస్థాయిలో హనుమకొండ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 34వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్-2023 పోటీల్లో రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన యువకుడు మాజిద్ పాషా సత్తా చాటాడు. జాతీయస్థాయిలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. కాంస్య పతకం గెలుచుకోవడం పట్ల రాష్ట్ర చీఫ్ కోచ్ యండీ గౌస్, ఈర్లపూడి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మాజిద్ పాషా ఎస్ఆర్ అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.

ఊరూరా మండపాల్లో కొలువైన దుర్గామాత

కూసుమంచి/ కూసుమంచి రూరల్/ తిరుమలాయపాలెం, అక్టోబర్ 16: దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లోని పలు గ్రామాల్లోని పలు మండపాల్లో దుర్గామాత విగ్రహాలు కొలువుదీరాయి. ఆయా గ్రామాల భక్తులు అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి మండపాల్లో ఉంచారు. అమ్మవారు మొదటి రోజు బాలాత్రిపుర సుందరి అలంకారంలో, రెండో రోజున గాయత్రీ మాత అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

కూసుమంచిలో..

కూసుమంచి రూరల్లో..

తిరుమలాయపాలెంలో..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, GUGULOTU RAMACHANDRU CHANGED MY NAME AS GUGULOTHU RAMCHANDAR S/o. GUGULOTHU SARVA, R/o. H.NO. 3-47, PANTHULU THANDA, BETHALAPADU, JULURPADU - 507166, BK DIST KMM

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాదారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

మాగాని పొలం అమ్మబడును

★నాయకన్ గూడెం చెర్వుకింద 5 ఎకరాల మాగాని అమ్మకానికి కలదు. హైవేకి 2వ బిట్టు Cont. No.9848773929 హైవే నుండి దారి కలదు.

NLG-310702

CHANGE OF NAME

I,AVULURI SRINIVAS REDDY S/o. Narayana Reddy, R/o. H.No.3-33/1, Venkatapuram, Yerrupalem Mandal, Khammam District. I have changed my name from Avuluri Srinivas Reddy to Avuluri Srinivasa Reddy and Henceforth he shall be called as AVULURI SRINIVASA REDDY for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.